## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్
పెనగొండ సతీష్

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు
మండల
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 107 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 5 డిసెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00



## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్
# భారీ భూ కుంభకోణం



## ఆదిలాబాద్‌కు
# వరాల జల్లు

- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కేటీఆర్




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం

2లో

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

ఆదిలాబాద్, డిసెంబరు 4 : ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మిడిహట్టి ద్వారా నీళ్ల తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్ పోర్టుపై తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో

2లో

## పంచాయితీ రిజర్వేషన్లపై
# జోక్యం చేసుకోం

- పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబరు 4 : పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు


2లో

## బాలు విగ్రహాన్ని
# అడ్డుకోవడం దారుణం

- రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు
- బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి
- రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబర్ 3 : తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్య మంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉ



మ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాలుష్య రహిత

2లో

# గుర్తింపు కోసం నేను పనిచేయను..

- రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, డిసెంబరు 4 : రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్,

2లో

## కోతుల సమస్యతో
# రైతుల పరేషాన్

- జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి
- లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



న్యూఢిల్లీ, డిసెంబర్ 3 : కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తు న్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారిం చేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించు కుంటున్నాయని.. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయంలాగా అనిపి స్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతా రని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

## పర్యాటక కేంద్రంగా
# ఉమ్మడి జిల్లా అభివృద్ధి

- తద్వారా స్థానికులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
- ప్రజల కష్టాలు తెలిసన వ్యక్తి సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యనటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు



(ఆకాంక్ష న్యూస్)

ఆదిలాబాద్, డిసెంబరు 4 : మినీ కాశ్మీర్ గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తు న్నారు. గతంలో పాలించిన కేసీఆర్ పుణ్యమా అని ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైం దన్నారు. రూ. 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల చేస్తే.. దానికి ప్రతీ నెల ప్రజా

2లో

# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

- వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

రాయపూర్, డిసెంబరు 4 :ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్–దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన

2లో

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు



మొదటిపేజీ తరువాయి

కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

# గుర్తింపు కోసం నేను పనిచేయను..







మొదటిపేజీ తరువాయి

టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.

## పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.. ఇవాళ ఆదిలాబాద్ లో రూ. 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆదిలాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు పునాదిరాయి వేసుకున్నాం అని జూపల్లి వివరించారు. ఆదిలాబాద్ లో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు 700 ఎకరాల భూసేకరణ కోసం సీయం ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. రానున్న రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. చనాక-కొరాట బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పదేండ్లలో ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయింది. చనాక -కొరాట బ్యారేజ్ పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీనిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటనష్టం ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పంటనష్టం ఇస్తుంది. మిగిలిన రైతులకు నివేదిక ఆధారంగా పంటనష్టం చెల్లిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయొచ్చో.. రెండేళ్లలో చేసి చూపించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ ? నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకోవడానికి, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తెలంగాణ రైజింగ్ ? 2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రపంచ స్థాయిలో రాష్ట్రం అగ్రగామిగా ఉండేందుకు లక్ష్యాలను నిర్దేశిరచనున్నాం. క్రీడలు, పర్యాటకం, వాణిజ్యం, పరిశ్రమలు, ప్రకృతి వ్యవసాయం ఇవన్నీ కూడా రాష్ట్ర పాలసీలో భాగంగా ముందుకెళు
తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

మొదటిపేజీ తరువాయి

వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మీ తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్శం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

## వార్డు మెంబర్ గెలుపుకోసం నానా తంటాలు

### - భార్యను గెలిపిస్తే ఫ్రీ కటింగ్ అంటూ ప్రచారం

(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, డిసెంబరు 4 : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఓట్ల పండగలో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు కోతులను తరిమిస్తామని హామీ ఇవ్వగా, కొందరు రకరకాల హామీలు ఇస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అన్ని పంచాయతీ, గ్రామ, వార్డు పరిధిలో ఎన్నికల హీట్ పెరిగిపోయింది. ప్రధాన పార్టీలు బలపరచిన సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రచారం హోరాహోరీగా సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ రకాల ఆఫర్లు ప్రకటిస్తున్నారు. డబ్బు పంచడం ఓ ఎత్తు అయితే.. కొందరు చీరలు, వివిధ రకాల వస్తువులను బహుమతిగా అందిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వార్డ్ మెంబర్ ఎన్నికల ప్రచారం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. తన భార్యను వార్డు మెంబర్‌గా గెలిపిస్తే.. ఐదేళ్ల పాటు ఫ్రీగా కటింగ్ చేస్తానని ఆమె భర్త ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది..నా భార్యని వార్డ్ మెంబర్‌గా గెలిపిస్తే మగవారందరికీ కంటింగ్, షేవింగ్ ఫ్రీగా చేస్తానని ఓ భర్త వినూత్న ప్రచారం చేస్తున్నాడు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘోత్తంపల్లిలో ఓ మహిళ వార్డ్ మెంబర్‌గా పోటీ చేస్తోంది. ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో రఘోత్తంపల్లిలో వార్డ్ మెంబర్‌గా పోటీ చేస్తున్న మహిళ కూడా ప్రచారం మొదలెట్టింది. సదరు మహిళ భర్త క్షురకుడు కావడంతో ప్రచారం వినూత్నంగా మొదలెట్టాడు. తన భార్యను వార్డ్ మెంబర్‌గా గెలిపిస్తే.. వార్డులోని మగవారందరికీ ఐదేళ్ల పాటు కటింగ్ , షేవింగ్.. ఫ్రీగా చేస్తానని చెబుతున్నాడు. ఇంటింటికీ వెళ్లి ఈ ఆఫర్ చెబుతూ.. తన భార్యను గెలిపించాలని కోరుతున్నాడు. తడి వింత ఆఫర్ వినేందుకు వినూత్నంగా ఉండడంతో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## ఎసిబి వలలో ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్

### దాదాపు వందకోట్ల ఆస్తుల గుర్తింపు

హైదరాబాద్, డిసెంబరు 4 : అక్రమాస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. దాదాపు వందకోట్ల ఆస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. ఏడీ శ్రీనివాస్ నివాసం, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు తెలంగాణ, ఏపీ, కర్ణాటకల్లో భారీగా ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో సోదాలు చేసిన అధికారులు.. రాయదుర్గం మైహోంభుజలో ప్లాట్, కర్ణాటకలో 11 ఎకరాల వ్యవసాయ భూమి, అనంతపురంలో 11 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లు, నారాయణపేటలో రైస్ మిల్లు, 3 ప్లాట్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. సోదాల్లో రూ.5లక్షల నగదు, 1.6 కిలోల బంగారం, 770 గ్రాముల వెండి, 2 కార్లు, పలు పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం



మొదటిపేజీ తరువాయి

చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు.

## బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

మొదటిపేజీ తరువాయి

నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

## సైబర్ నేరగాళ్ల షాక్

మొదటిపేజీ తరువాయి

రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన్న ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.



# ఘనంగా ముగిసిన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

మంథని.డిసెంబర్04(ఆకాంక్ష) : మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి.తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో వేలాది మంది, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కొల్లారపు వెంకటరాజం, దత్తులు ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఘనంగా పూజలు చేశారు. వేలాది సంఖ్యలో భక్తులు ఆలయంకు తరలి రావడంతో పండుగ వాతావరణ నెలకొంది. చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, శరత్, మంథని రాహుల్ ఏర్పాటు చేశారు.శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహా పుష్పాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు మహోవాది జలజ సత్యనారాయణ, పనకంటి మురళీధర్, లోకి మనోహర్, మారుపాక సత్యనారాయణ, తల్లం శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# హనుమన్ తండా గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

నాగర్‌కర్నూల్.డిసెంబర్ 04(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం హనుమన్ తండా గ్రామంలో సర్పంచ్ పదవికి నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కట్రావత్ దేవి ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ ప్రజల విశ్వాసాన్ని సంతరించుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యతకు ఈ ఏకగ్రీవ ఎన్నిక నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడ్డారు. నూతన సర్పంచ్ కట్రావత్ దేవి గారిని గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల నిర్ణయాన్ని అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సర్పంచ్ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందిస్తారన్న నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతి%-%సమరసత వాతావరణంతో ముందుకు సాగేందుకు ప్రజలు ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం పట్ల నాయకులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.



# బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

మంథనిరూరల్.డిసెంబర్04(ఆకాంక్ష) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంథని పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులుకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమిష్టి గా కృషి చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలకు వివరిస్తూ బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి బీజేపీ పార్టీ సత్తా చాటలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు కొండా పాక సత్య ప్రకాష్,చల్లా నారాయణ రెడ్డి,మండల అధ్యక్షులు యువ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాం

## - వైద్య సిబ్బందితో వరుసగా సమీక్షలు నిర్వహించిన డీఎంహెచ్ఓ వాణిశ్రీ...



పెద్దపల్లిబ్యూరో,డిసెంబర్ 4, (ఆకాంక్ష) : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ, లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టేందుకు పెద్దపల్లి జిల్లా వైద్య %ద% ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గురువారం వరుసగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానల్లో పనిచేస్తున్న వైద్య అధికారులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, కీటక జనిత వ్యాధుల నియంత్రణ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ...జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగు పరచడం కోసం ప్రతి స్థాయి సిబ్బంది తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా వైద్యాధికారులు తమ పరిధిలోని సిబ్బందితో నెలసరి సమీక్షలు తప్పనిసరిగా నిర్వహించి, సేవలలో లోపాలు ఎక్కడ ఉంటే అక్కడ వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు.అలాగే గర్భిణీ స్త్రీలలో సిజేరియన్ శాతం నియంత్రణకు ప్రాథమిక దశలోనే ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించాలనీ, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా యోగా తరగతులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 'ప్రసవ సేవలలో నాణ్యతను పెంపొందించడం ప్రాథమిక లక్ష్యం కావాలని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలకు అవసరమైన పరీక్షలు సమయానికి పూర్తి చేయడం అత్యవసరమని తెలిపారు. వైద్యాధికారుల వరకు ఎన్సీడి స్క్రీనింగ్‌ను శాతానికి శాతం పూర్తి చేయడం తమ బాధ్యతగా భావించాలని సూచిస్తూ, ఆన్‌లైన్ ఎంట్రీలు పద్ధతిగా ఉండాలని డాక్టర్ వాణిశ్రీ ఆదేశించారు.జిల్లా స్థాయిలో నివేదికలు సమగ్రంగా ఉండాలి. ఆలస్యం జరిగితే ప్రజా ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని ఆమె తెలిపారు.దీంతో పాటు సూపర్వైజర్లు క్షేత్రస్థాయి పర్యటనలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, పనితీరు తక్కువగా ఉన్న ఉపకేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా పర్యవేక్షణ పటిష్టం చేయాలని సూచించారు. ఇది ఇలా ఉంటే అవసరమైన రియాజెంట్స్ అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, టి-హబ్‌కు పంపే శాంపిల్స్ నాణ్యత తగ్గకుండా జాగ్రత్త పడాలని డీఎంహెచ్ఓ తెలిపారు. పరీక్షలలో నిర్లక్ష్యం మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. జ్వరాల సర్వే, డ్రై డే, ఫ్రై డే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, పిల్లలకు 100% టీకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అలాగే క్షయ అనుమానితులకు తేమడ పరీక్ష చేయించడంతో పాటు రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి మందులు నిరంతరాయంగా అందేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్,వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కోర్టు స్థల వివాదం చుట్టూ రాజకీయ నీడలు

## - బార్ అసోసియేషన్ అధ్యక్షుడి సస్పెన్షన్‌పై తీవ్ర దుమారం...

## - వర్గ పోరుకు కోర్టు స్థల వివాదమే కారణం...

## - బార్ అసోసియేషన్ కు నేనే అధ్యక్షుడిని: లకిడి భాస్కర్




పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్ 04(ఆకాంక్ష) : పెద్దపల్లి బార్ అసోసియేషన్‌లో కోర్టు స్థల కేటాయింపు వివాదం తీవ్ర రాజకీయ రంగు పులుముకుంది. అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌ను కార్యవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం ఆధారంగా సస్పెండ్ చేయడం పెద్దపల్లి న్యాయవర్గాల్లో సంచలనం రేపింది. ఈ నిర్ణయం చట్ట విరుద్ధమని, అసోసియేషన్ బైలా నిబంధనలకు విరుద్ధమని అధ్యక్షుడు భాస్కర్ తేల్చి చెప్పారు.గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ, లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి మీడియాతో భాస్కర్ మాట్లాడారు. కన్నాల వద్ద జిల్లా కోర్టు భవనం కోసం అనుకున్నారు గాని, పెద్దపల్లిలో స్థలం సరిపోక ప్రభుత్వమే రాఘవపూర్ ప్రాంతంలో 10 ఎకరాలు కేటాయించిందని వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని 2023లోనే 114 మంది సభ్యుల సంతకాలతో ఆమోదించారని, ఇప్పుడు అదే అంశాన్ని అడ్డు పెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు రాజకీయ ప్రయోజనాల కోసం వివాదం రగులుస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ వివాదంతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి మంజూరైన రూ.81 కోట్ల నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. తన వరుస విజయాలు, తాను బలహీన వర్గాలకు చెందిన వాడినన్న కారణాలతో కొంతమంది సభ్యులు రాజకీయంగా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం బైలా నిబంధనల్లో ఏ విధంగానూ లేనందున, మార్చి 31 వరకు తానే అధ?్యక్షుడని స్పష్టం చేశారు. అక్రమ సస్పెన్షన్ నిర్ణయంపై హైకోర్టులో లీగల్ పోరాటం చేస్తానని, ఇప్పటికే బార్ కౌన్సిల్ మరియు జిల్లా జడ్జికి ఫిర్యాదులు సమర్పించినట్లు పేర్కొన్నారు. తరువాత సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య, సత్యనారాయణ, పుట్ట రవి మాట్లాడుతూ కార్యవర్గం తీసుకున్న సస్పెన్షన్ చర్య పూర్తిగా చట్టవిరుద్ధమని ట్విట్టించారు. అడ్వకేట్ యాక్ట్ ప్రకారం అధ్యక్షుడిని సస్పెండ్ చేసే అధికారం కార్యవర్గానికి లేదని స్పష్టం చేశారు. రాఘవపూర్‌లో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న కీలక నిర్ణయమని, ప్రస్తుతం వ్యతిరేకిస్తున్న సభ్యులే అప్పట్లో సంతకాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.పెద్దపల్లి బార్ అసోసియేషన్ చరిత్రలో తొలిసారిగా ఎన్నికైన అధ్యక్షుడిని ఇలా తొలగించడం తీవ్రమైన ఉదంతమని, ఇది పూర్తిగా లక్ష్య నిర్దేశిత చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షుడి పదవీకాలం ముగిసేంతవరకు ఎవరికీ తొలగించే హక్కు లేదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు, సొల్లురి మల్లేశం, డివిఎస్ మూర్తి, అమీర్ శెట్టి కృష్ణ, రాజు కార్తీక్, రాజేందర్, బండారి రమేష్, కుంభం సంతోష్, ప్రవీణ్ రావు, రఘువీర్, గడ్డి సదానందం, రాచూరి శ్రీకాంత్, వంశీకృష్ణ తదితరులు పాల్గొని అధ్యక్షుడు లకిడి భాస్కర్‌కు మద్దతు ప్రకటించారు.



# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం సందడి

పెద్దపల్లిబ్యూరో. డిసెంబర్ 04(ఆకాంక్ష) : అత్యాధునిక వైద్య సదుపాయాలతో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న ఉచిత కంటివైద్య శిబిరం ప్రజల్లో విశేష స్పందనను పొందుతోంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సవేర ఆప్టికల్స్ / లయన్స్ విజన్ సెంటర్ ప్రాంగణంలో ఈ శిబిరం నిరంతరం కొనసాగుతున్నట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు అలాగే ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ %బాఅ%. పూదరి దత్తాగౌడ్ తెలిపారు.క్లబ్ కార్యదర్శి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ %బాఅ%. అబ్దుల్ వాసే సహకారంతో ఈ శిబిరంలో అత్యాధునిక పరికరాల సహాయంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా కంటి పొర (కాటరాక్ట్) సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఉచిత పరీక్షలతో పాటు, శస్త్రచికిత్స అవసరమైతే పూర్తిగా ఉచిత రవాణా, ఉచిత భోజనం, ఆపరేషన్, పోస్ట్- ఆపరేటివ్ సేవలు కూడా అందిస్తున్నట్లు దత్తాగౌడ్ తెలిపారు.ప్రతి వారం పెద్ద సంఖ్యలో రోగులు ఈ క్యాంప్‌ను సందర్శిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ వైద్య సేవలను వినియోగించుకుంటున్నారని ఆయన అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.జిల్లా ప్రజల ఆరోగ్య రక్షణనే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ విజన్ కేర్ విజ్ఞప్తి చేసింది.





# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిబ్యూరో, డిసెంబర్ -04(ఆకాంక్ష) : మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీసీ శిబిర ముగింపు వేడుకలో మేజిక్ రాజా బృందం సందడి

## - అలరించిన ఇంద్రజాలం, మాట్లాడే బొమ్మ ప్రదర్శనలు









కరీంనగర్. డిసెంబర్ 04(ఆకాంక్ష) : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్ లకు శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలలో స్థానిక కళాకారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఆనందం, ఆశ్చర్యకర ప్రదర్శనలతో నవ్వుల పువ్వులు పూయించింది. కరీంనగర్ కు చెందిన ఇంద్రజాలికులు యతిరాజ్, మల్లేశం ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను సంభ్రమాశ్చర్యంలో ముంచగా.. మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ వారిని నవ్వుల్లో తేల్చింది. కాగడాలను కర్రలుగా, కర్రలను సిల్క్ గా మార్చడం, గాలిలో నుండి కరెన్సీ, పూలు, గొడుగులు, పావురాలను సృష్టించడం, ఇలా గంట పాటు నాన్ స్టాప్ గా సాగిన మేజిక్.. క్యాడెట్లను కనురెప్ప వేయడం మర్చిపోయేలా చేయగా.. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ తన జోక్స్.. పంచ్ లతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు మాట్లాడుతూ గత పది రోజుల కఠోర శిక్షణతో అలసిపోయిన క్యాడెట్లకు ఆటవిడుపుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారని మేజిక్ రాజా బృందాన్ని అభినందించారు. అనంతరం క్యాడెట్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# ఎన్నికల రంగంలో విచిత్ర హామీతో హల్ చల్

## "నా భార్య గెలిస్తే ఐదేళ్లు ఉచితంగా కటింగ్-షేవింగ్"

సిద్దిపేట.డిసెంబర్04(ఆకాంక్ష) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామంలో స్థానిక వార్డు సభ్య పదవికి జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పుడు ఒక విచిత్ర హామీతో రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నాయి. సాధారణంగా వార్డు ఎన్నికల్లో అభ్యర్థులు అభివృద్ధి, నీటి సదుపాయం, వీధి లైట్లు, డ్రైనేజీ వంటి పరిమిత సమస్యల పరిష్కారానికే హామీలు ఇస్తుంటారు.అయితే రఘోత్తంపల్లిలో పోటీ చేస్తున్న ఒక మహిళా అభ్యర్థి భర్త మాత్రం వినూత్నంగా, గ్రామస్థుల్ని ఆకర్షించేలా హామీ ఇస్తూ ఎన్నికల రంగంలో కొత్త చర్చకు తెరలేపారు. రఘోత్తంపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్య పదవిపై పోటీ పెరిగింది. గ్రామంలో సాధారణంగా ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఓటర్లను ఒప్పించడానికి పలు విధానాలను అనుసరిస్తుంటారు. అయితే ఈసారి ప్రచారంలోకి వచ్చిన ఒక ప్రత్యేక హామీ గ్రామ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వార్డు నెంబర్‌లో పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి భర్త, వృత్తిరీత్యా గిరిజన వర్గానికి చెందిన



కటింగ్ మేస్త్రీ, ఓటర్లతో మాట్లాడుతూ తమ ఓటు తన భార్య అభ్యర్థిత్వానికి ఇచ్చితే గ్రామంలోని ప్రతి పురుషుడికి ఐదేళ్లపాటు పూర్తిగా ఉచితంగా కటింగ్, షేవింగ్ సేవలు అందిస్తానని ప్రకటించారు. గ్రామంలో ఉన్న చిన్న షాప్‌లో సుమారు 12 సంవత్సరాలుగా కటింగ్ షేవింగ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్న ఆయన గ్రామంలో ఉన్న నా వార్డు ప్రజల సమస్యలు నాకు తెలుసు. నా భార్య గెలిస్తే వార్డును అభివృద్ధి చేస్తాం. అందరికీ అందుబాటులో ఉండేలా సేవలు చేస్తాం. నేను నా వృత్తి ద్వారా ఐదేళ్లు ఉచితంగా సేవలు అందించడం ద్వారా ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతాను అంటూ ప్రకటించారని స్థానికులు చెబుతున్నారు.

**సోషల్ మీడియాలో వైరల్ అయిన హామీ...**

ఈ హామీ గ్రామం దాటి మిగతా గ్రామాల్లోకి వెళ్లి తెగ చర్చనీయాంశమైంది. ఈ వినూత్న హామీపై యువత హర్షం వ్యక్తం చేస్తుండగా, పెద్దలు మాత్రం ఇది ఎన్నికల రాజకీయాల్లో కొత్త పోటీకి నాంది కావొచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సోషల్ మీడియా గ్రూపుల్లో కూడా ఈ వీడియో క్లిప్, ఆడియో సందేశాలు వైరల్ అవుతూ నవ్వులు పూయిస్తున్నాయి. ఎన్నికల్లో ఇలాంటి హామీ మొదటిసారి వింటున్నాం. అభ్యర్థులు రోడ్లపై, నీటిపై హామీలు ఇవ్వడం సహజమే కానీ షేవింగ్%-%కటింగ్ ఉచితం అని ఎవరు చెబుతారు?" అంటూ యువతలో చర్చ సాగుతోంది. కొందరు సరదాగా "మా



వార్డులో కూడా ఇలాంటి మేస్త్రీలు ఉంటే బాగుండేది" అంటూ జోకులేస్తున్నారు.

**ప్రచార వాతావరణంలో నవ్వుల హోరు...**

గ్రామంలో ప్రచారం వేడెక్కుతున్న వేళ, ఈ హామీ ప్రచార సభల్లో కూడా ప్రధాన చర్చగా మారింది. ప్రత్యర్థి అభ్యర్థుల ప్రచార బృందాలు కూడా ఈ విషయాన్ని చర్చిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు కొత్త కొత్త ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం.ఇప్పటి ఎన్నికల్లో అభ్యర్థుల హామీలకు చాలా వైవిధ్యం వస్తోంది. గ్రామంలో చిన్న హామీలు పెద్ద వార్తలవుతున్నాయి. ఈ హామీ కూడా గ్రామం మొత్తం నవ్వుల్లో ముంచేసింది అన్నారు.దీనిపై గ్రామ పెద్దలు, సంఘ ప్రతినిధులు, యువజన సంఘాలు ఈ ఎన్నికలలో ఇలాంటి వినూత్న హామీలపై స్పందిస్తూ, గ్రామ అభివృద్ధి ప్రాధాన్యతను గుర్తు చేస్తున్నారు. కొందరు నైతిక దృష్టితో ఇలాంటి వ్యక్తిగత సేవలను హామీగా ప్రకటించడం సరికాదని అభిప్రాయ పడుతుండగా, మరికొందరు గ్రామీణ ప్రాంతాల్లో



ఇలాంటి సరదా హామీలు ఎన్నికలలో ఉత్సాహాన్ని పెంచుతాయని అభిప్రాయపడుతున్నారు. వెనువెంటనే ఇతర అభ్యర్థులు కూడా తమ తమ ప్రచారాన్ని బలపరుస్తూ, ఓటర్లను సంప్రదిస్తున్నారు. గ్రామంలోని మూడు వార్డుల్లో పోటీ బలంగా ఉండటంతో ప్రతి ఇంటి ముందు ప్రచార శబ్దాలు సందడి చేస్తున్నాయి. మైకులు, పోస్టర్లు, బ్యానర్లు గ్రామాన్ని పండుగ వాతావరణంలోకి తీసుకెళ్లాయి. ప్రస్తుతం గ్రామంలో ఎక్కువ చర్చ నడుస్తున్న విషయం ఒకటేఎవరు గెలుస్తారు? అన్నదికంటే ముందుగా "ఉచిత షేవింగ్%-% కటింగ్ నిజంగా ఐదేళ్లు చేస్తారా?"అనే ప్రశ్న ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారుతుంది. దీంతో రఘోత్తంపల్లి గ్రామ వార్డు ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించాయి. విచిత్రమైనా వినూత్నమైనా, ఈ హామీ వల్ల ప్రచారానికి రంగు చేరినట్టే. గ్రామ రాజకీయాలు ఎలా మారతాయో, ఓటర్లు ఈ హామీని ఎలా స్వీకరిస్తారో డిసెంబర్ మొదటి వారంలో జరగబోయే పోలింగ్‌తో స్పష్టమవనుంది.

# ఆర్టీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - రవాణా శాఖ సేవల్లో నిబంధనల అమలు తప్పనిసరి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్‌కర్నూల్, డిసెంబర్ 04(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా రవాణా శాఖ సేవలపై పారదర్శకత, ప్రజాసేవా నిబద్ధత, సమయపాలనను బలోపేతం చేయడానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో ఉన్న జిల్లా రవాణా అధికారి (%ఋూ%) కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడి కార్యకలాపాలు, హాజరు రిజిస్టర్, అధికారులు%-%ఉద్యోగుల విధి నిర్వహణను పూర్తిగా పరిశీలించారు.కార్యాలయంలో అందిస్తున్న ఆన్‌లైన్ సేవలపై సమగ్ర సమాచారం కలెక్టర్ సేకరించారు. స్లాట్ బుకింగ్ వ్యవస్థ, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డ్రైవింగ్ లైసెన్సుల జారీ%-%పునరుద్ధరణ, వాహనాల ఓనర్‌షిప్ బదిలీలు, రోడ్డు పన్నుల చెల్లింపు, కమర్షియల్ వాహన అనుమతుల మంజూరు వంటి అంశాలపై అధికారులు వివరణలు అందించారు. అదేవిధంగా, ఫిట్నెస్ వాహనాల తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపు విధానం, రోజువారీ కార్యకలాపాల్లో అనుసరిస్తున్న ప్రమాణాలు వంటి విషయాలు కూడా కలెక్టర్ తెలుసుకున్నారు.డిటిఓ చిన్న బాలు నాయక్ కార్యాలయ పరిధిలో జరుగుతున్న వాహనాల రిజిస్ట్రేషన్, పన్నుల చెల్లింపులు, బదిలీలు, లైసెన్సుల జారీ, కమర్షియల్ అనుమతుల మంజూరు వంటి సేవలు నిరంతరంగా, నియమాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. వాహనాల ఫిట్నెస్ తనిఖీలు, అవసరమైన పత్రాల పరిశీలన, అనుమతుల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా వ్యవహరిస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... రవాణా శాఖలో అందిస్తున్న ప్రతీ సేవను చట్టపరమైన మార్గదర్శకాలు, నిబంధనలు, పారదర్శక వ్యవహారశైలికి కట్టుబడి అమలు చేయాలని స్పష్టం చేశారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్లు, కమర్షియల్ అనుమతులు, వాహన తనిఖీలు వంటి అంశాల్లో ప్రజలకు అసౌకర్యం లేకుండా సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. కార్యాలయ పనితీరు ప్రతి దశలో బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తూ ఏ విధమైన ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిటిఓకి ఆదేశించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా రవాణా అధికారి చిన్న బాలు నాయక్, ఇన్స్పెక్టర్లు మహేష్, అనూప్ రెడ్డి, రాజశేఖర్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

## రోశయ్య రాజనీతి భావితరాలకు స్ఫూర్తి

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా





గోదావరిఖని. డిసెంబర్ 04(ఆకాంక్ష): ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రజా సేవకుడిగా దీర్ఘకాలం సేవలందించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రోశయ్య రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ ప్రజాసేవ, సాదాసీదా జీవన పద్ధతి, పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజ సేవలో, ప్రజా సంక్షేమంలో రాజకీయ నాయకులు చూపాల్సిన నైతిక విలువలు, పారదర్శకత, వినయశీలత ఆయన వ్యక్తిత్వంలో అభివృద్ధి చెందిన కీలక లక్షణాలు అని సీపీ గుర్తు చేశారు. కొణిజేటి రోశయ్య నిరంతనం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని,మహనీయులు ఆశలను సాధించేందుకు ప్రతిఒక్కరితమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఎ ఓ శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్ ఐ లు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# వికలాంగునకు భరోసా కల్పించిన ఆదిత్య చౌదరి



డిసెంబర్ 4(ముదినేపల్లి): తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి గురజ గ్రామ నివాసి ఐన నిరుపేద,కొండ దొర(ఎస్.టి.) కులం తాడిగుడి రంగారావు వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబ పోషణ చేస్తూ జీవిస్తున్న కుటుంబ భారాన్ని మోస్తున్న రంగారావు కి గత కొన్ని సంవత్సరాలుగా విది ద్వారా వంచించబడి పక్షవాతంతో మంచంపై ఉంటూ శరీరంలోని అవయువాలు సహకరించక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రికి తెలిసి ఎన్.డి.ఏ. కార్యాలయంనకు వచ్చి కూటమి నాయకులతొ కలసి పరామర్శించి కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కి తెలియపర్చి భాదితునకి వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసినదిగా కోరగా కామినేని శ్రీనివాస్ తక్షణమే అధికారులుతొ సంప్రదించి, ఫింక్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పక్షవాతం తో భాదిత వికలాంగుడిగా మారిన వ్యవసాయ కూలి ఐన రంగారావుకి గత ప్రభుత్వం ద్వారా గాని,అధికారులు ద్వారా గాని, కొండ దొర కులం (ఎస్.టి.) గా కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదని, గవర్నమెంట్ రికార్డులలొ కొండ దొర కులం నకు కులధ్రువీకరణ పత్రం ఇచ్చుటకు వీలు కాదని దాటవేసారని భాదితుని భార్య,గ్రామస్తులు,చల్లగుళ్ల శోభనాద్రి చౌదరికి తెలియపర్చిన విషయం కూడా కామినేనికి తెలియచేయగా కుల ధ్రువీకరణ పత్రాలు కూడా అందరికి తొందరలో అందించేలా కామినేని అధికారులుకి ఆదేశించారు. పక్షవాత భాదితుడైన రంగారావు కుటుంబానికి యూవ నాయకులు, చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆదేశాలతో గ్రాస్తులతొ కలసి వెళ్లి భాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగు యవత అద్యక్షుడు దావు నాగరాజు,అబ్బినేని వెంకటేశ్వరరావు, తెలియచేసారు

# ఘనంగా నాగ్సన్పల్లి శివారులో ఏడుపాయల వన దుర్గమ్మ పల్లకి సేవ



మెదక్. డిసెంబర్ 04(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్పల్లి గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో గురువారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా సంప్రదాయ వైభవంతో పల్లకి సేవను నిర్వహించారు. పౌర్ణమి వేళ ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అలంకరణలు జరిగాయి. ఉదయం నుంచే భక్తుల రద్దీ ప్రారంభమైంది. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక శృంగారం అనంతరం పల్లకిని ఆకర్షణీయంగా అలంకరించి పల్లకి సేవకు సిద్ధం చేశారు. సాయంత్రం వేళ వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ పల్లకి సేవను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం నుండి గ్రామ శివారుల వరకు భక్తులు గోషాలు, జయజయధ్వానాలతో పల్లకిని మోసుకుంటూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. పల్లకి మార్గమంతా భక్తులు కొబ్బరికాయలు పగలగొట్టి, దీపాలు వెలిగించి అమ్మవారికి తమ శ్రద్ధను చాటుకున్నారు.ఎండోమెంట్ శాఖ సిబ్బంది ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించగా, భద్రత కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు చేపట్టారు. మెదక్, సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు.ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ పల్లకి సేవలో భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉందని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. అమ్మవారి దయతో గ్రామంలో శాంతి, శ్రేయస్సు నెలకొంటుందని భక్తులు తెలిపారు.పౌర్ణమి రోజున జరిగిన ఈ పల్లకి సేవతో నాగ్సన్పల్లి శివారంతా భక్తి శ్రద్ధలతో మార్మోగిపోయింది.


# నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సెమీ క్రిస్మస్ సంబరాలు



నాగర్‌కర్నూల్.డిసెంబర్04(ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ పట్టణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాలతో జరగనున్నాయి. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. డిసెంబర్ 5వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు వేడుకలు ప్రార్థనలతో, కీర్తనలతో ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.క్రిస్మస్ సందేశాన్ని అందించేందుకు గుడివాడ నుండి ప్రత్యేకంగా విచ్చేస్తున్న %ఔజవీ%. కిరణ్ పాల్ ముఖ్య ప్రసంగికులుగా హాజరుకానున్నారు. క్రీస్తు జన్మించిన మహోన్నత సందేశం, క్రైస్తవ సమాజానికి శాంతి సౌభ్రాతృత్వ భావనలు, ప్రేమను పంచే మార్గాలు వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల ప్రత్యేక గీతాలు, బైబిల్ పఠనాలు, ప్రార్థనా కార్యక్రమాలు, యువతకు ప్రత్యేక క్రిస్మస్ సందేశాలు కూడా ఉండనున్నాయి.ప్రాంత ప్రజలందరూ ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందాలని పాస్టర్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ చైర్మన్ పాస్టర్ %ూ%. జాన్ బుచ్చయ్య పిలుపునిచ్చారు. క్రిస్మస్ ముందు జరిగే ఈ ప్రత్యేక ప్రార్థనా సభ సమాజంలో శాంతి, ఐక్యత, ప్రేమ అనే విలువలను మరింత బలపరుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.క్రిస్మస్ పర్వదినానికి ముందుగానే నిర్వహించే ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయని నిర్వాహకులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు...

పెద్దపల్లిబ్యూరో.డిసెంబర్04(ఆకాంక్ష) : పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, డా. సత్యం, కారుపాకల రమేష్, నూను భూమయ్య, గుర్రం సతీష్, గుర్రం సదయ్య, పడాల తిరుపతి, గుర్రం రాజేశం, గుర్రం తిరుపతి, దామ కనకయ్య, పల్లె ఆనంద్, పులిపాక రవి, మారుపాక సమ్మయ్య, గుర్రాల తిరుపతి, ఈర్ల నరేష్, ఆరేపల్లి అభిషేక్, కంది రాజయ్య, కలవేన సురేందర్, కందుల సమ్మయ్య, సలిగంటి రాయమల్లు, ఆరేపల్లి శ్రీనివాస్, నొకిని జంపయ్య, ఆరేపల్లి దీపక్, అక్షయ్, రవి, రామస్వామి, పులిపాక శ్రీనివాస్, ముత్యం శ్రీను, శనిగరం స్వామి, కందుల శేఖర్, తాళ్లపల్లి అంజయ్య, పేర్క దుర్గయ్య, గుర్రాల సతీష్, తీగల రమేష్, బాలసాని శంకర్ గౌడ్, నర్రా రాము, కంది సతీష్, ఎర్రం సదయ్య, కలవేన మల్లేష్, గుర్రం రాజయ్య, దామ సతీష్ తదితరులతో పాటు 50 మందికి పైగా కార్యకర్తలు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే విజయరమణ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ



రావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీ నేతలు పార్టీలు వీడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని, డిసెంబర్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనున్నదని ధీమా వ్యక్తం చేశారు. హనుమంతునిపేట గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో హనుమంతునిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రికార్డులలో యజమాని పేరు నమోదు చేయాలి

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్...



గోదావరిఖని. డిసెంబర్ 04(ఆకాంక్ష) : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో సింగరేణి స్థలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో గత కొన్ని సంవత్సరాల క్రితం వంద, రెండు వందల గజాల లోపు ఇండ్లు నిర్మించు కొని ఇంటి నెంబర్ ఉండి ఇంటి పన్ను చెల్లింపు చేసిన వారికి మున్సిపల్ రికార్డు లలో యజమాని పేరు నమోదు కానందున, అట్టి వారి పేరు మున్సిపల్ రికార్డు లలో నమోదు చేసి చట్ట బద్దత కల్పించాలని కోరుతూ సి.డి.ఎం.ఓ కు మరియు ఇతర అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే కు లేఖ రాయడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ డివిజన్ లలో ఉన్న పేద, మద్య తరగతి కుటుంబాలు తమ కష్టార్జితం తో శాశ్వత నివాసం కోసం సింగరేణి, ప్రభుత్వ స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టారని , ఇట్టి గృహాలు నిర్మించుకున్న వారు మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటి నెంబర్ కోసం ధరఖాస్తు చేసుకుంటే రిజిస్ట్రేషన్ లేనందున కార్పొరేషన్ యంత్రాంగం యజమాని పేరు నమోదు చేయకుండా ప్రాపర్టీ అఫ్ హోల్డర్ పేరుతో తాత్కాలికంగా ఇంటి నెంబర్ ను కేటాయించి ఇంటి పన్ను ను గత కొన్ని సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ రికార్డు లలో యజమాని పేరు నమోదు చేయక పోవడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని, యజమాని పేరు లేకపోవడంతో గృహాల రుణాలు రాక, ఇతర కుటంబ సభ్యుల పేర్ల మీదకు మార్పు కాక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అధికారుల కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇస్తామని, స్వంత ఇంటి స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల వరకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటన చేసి అమలు చేస్తున్నారని, కనుక, పేద మధ్యతరగతి ప్రజలు, కార్మిక కుటుంబాలు తమ కష్టార్జితం తో వంద, రెండు వందల గజాల లోపు సింగరేణి స్థలాల్లో మరియు ప్రభుత్వ స్థలాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన 2014 నుంచి ఇప్పటివరకు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి మున్సిపల్ రికార్డు లలో రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు ఆధారంగా మరియు కార్పొరేషన్ అధికారులు ఇచ్చిన హోల్డర్ ఆఫ్ ప్రాపర్టీ రశీదు తో ఇంటి పన్ను చెల్లింపు చేసిన వారికి యజమాని పేరు నమోదు చేసి వారి ఆస్తులకు చట్ట బద్దత కల్పించాలని ఆయన అధికారులను మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఇలాంటి వారికి చట్ట బద్దత కల్పిస్తే ప్రభుత్వం పై ఆర్థిక భారం పడదని మరియు ఇందిరమ్మ ఇళ్లు కావాలని, స్వంత ఇంటి స్థలం ఉన్న వారు ఐదు లక్షలు కావాలని అడుగరని, ప్రభుత్వం పై ఆర్థిక భారం పడదని, హోల్డర్ ఆఫ్ ప్రాపర్టీ పేరు తో ఇచ్చిన రశీదు లో పేర్కొన్న ఇంటి నంబర్ ఉన్న వారికి మున్సిపల్ రికార్డు లలో పేరు నమోదు చేసి వారి పేరు క్రమబద్ధీకరణ చెయడం వల్ల ప్రభుత్వానికి మరియు కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే అవకాశం ఉందని దీని పై తగు చర్యలు తీసుకుంటారని, పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పది ఏళు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా ఈ విషయం పై ఆలోచన చేయలేదు కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేసి అర్హులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# వైభవంగా రామాలయంలో దత్తాత్రేయ జయంతి

**- దత్తాత్రేయని పూజిస్తే గురుబలం ప్రాప్తిస్తుంది**

**- భక్తి శ్రద్ధలతోసామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**- రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్**





నాగర్ కర్నూల్. డిసెంబర్ 04(ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో మార్గశిర మాసం పౌర్ణమి నాడు శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా గురువారం నాడు దత్తాత్రేయ స్వామి వారికి విశేష ద్రవ్య పంచామృత అభిషేక పూజలు, హోమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులచే దత్తాత్రేయ స్వామి వారికి వేదమంత్రోచరణాల మధ్య అభిషేక హోమ పూజలు వైభవంగా జరిగాయి. పౌర్ణమి సందర్భంగా ప్రతినెల నిర్వహించే శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 12మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగానిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని, విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందనీ అన్నారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం, శివభిషేక పూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం ,పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు.ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 525మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు చక్రవర్తి శ్రీనివాస చార్యులు, కందాడై శ్రీనివాస చార్యులు, అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కరుణశ్రీ ,అర్థం రవీందర్, టి.మల్లేష్, గొల్ల రాములు, రమాదేవి, రత్నమాల,శారద, నారాయణ, శివ, పుల్లయ్య, బాలస్వామి, చారి,నరసింహా గౌడ్, సాయిభక్తులు,నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మాత శిశు ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, డిసెంబర్-04(ఆకాంక్ష) : ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. గైనకాలజిస్ట్ ఔట్ పేషెంట్ వద్ద సీటింగ్ సామర్థ్యం పెంచాలని, గర్భిణీ మహిళలు నిలబడాల్సిన అవసరం రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 14.88 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన:డిసెంబర్4:ప్రజారోగ్యానికి ప్రాధాన్యత నిస్తా పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.పెడన నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 21 మందికి మంజూరు అయిన రు. 14లక్షల 88వేల 816 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పంపిణి చేశారు.


# నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీజేపీ నిరసన ర్యాలీ



నాగర్‌కర్నూల్. డిసెంబర్ 04(ఆకాంక్ష) : నగర బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి హిందూ దైవాలను అవమానించేలా మాట్లాడినందుకు తీవ్రంగా ప్రతిఘటిస్తూ బీజేపీ నాయకులు ర్యాలీ చేపట్టారు. పార్టీ పిలుపు మేరకు భారీ సంఖ్యలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ హిందూ దేవతలను అవమానించే వ్యాఖ్యలు సీఎం పదవిలో ఉన్న వ్యక్తికి తగవని తీవ్రంగా ఆక్షేపించారు. అటువంటి వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టడానికేనని విమర్శించారు. హిందూ సమాజ భావాలను అవమానపరిచే నాయకత్వం ప్రజలు అస్సలు స్వీకరించబోరని హెచ్చరించారు. ప్రముఖ పార్టీ నేతలు ఫస్ట్ కౌన్సిల్ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ సి. చందు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పొల్దాసు రాము, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ టౌన్ అధ్యక్షుడు ఎలిమే రాము, మండల ప్రధాన కార్యదర్శులు బాలమల్లయ్య, జగదీశ్వర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు బాలరాజు, విజయమండల అధ్యక్షుడు సుధీర్ బాబు, సీనియర్ నాయకులు యాదగిరిరావు, జాజాల కృష్ణ, పరశురాము, రాము, ఆంజనేయులు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. నిరసన ర్యాలీ బస్టాండ్ ప్రాంతం నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల మీదుగా సాగి, చివరకు టౌన్ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా నాయకులు సీఎం వెంటనే ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# శీర్షిక శ్రమజీవి

శ్రమజీవుల అర కోర జీతాలతో బతుకుబండి ఈడ్చలేక ఖాళీ కడుపులతో జీవనం సాగిస్తున్నారు
ఆకాశాన్ని తాగిన సరుకుల ధరల సమ్మెట దెబ్బకి
నేలపై పడిన చేపపిల్లలా కుట్టుమిట్టాడు తున్నారు
నోట్లు తీసుకొని ఓట్లేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను నియంతృత్వంగా మారుస్తున్నాం మనం
చెమట పట్టిన చొక్కాల పరిస్థితి గందరగోళంగా మారుస్తున్నాం మనం
యాజమానుల చేతులలో శ్రమజీవులు గానిగెద్దు చాకిరీ చేస్తున్నా
మానవత్వం లేకుండా వారి ఆనందాలు ఆవిరిచేస్తున్నారు
శ్రమజీవి కనురెప్పల మాటున దాగిఉన్న కన్నీరు తన్నుక రాగ మేఘం
వర్షపు చినుకై ఓదార్పునిచ్చే
యజమాని విందు వినోదములో మునిగి తేలుతూ
శ్రమజీవి కన్నీరును గుర్తించలేకపోతున్నారు
వారికి మంచి రోజులు వస్తాయని రావాలి అని ఆశిస్తూ



రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణా రాష్ట్రం**
**చరవాణి 9347042218**

# ప్రజల మంచి కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు


## –గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## –గుడివాడలో డి.డి.ఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





గుడివాడ డిసెంబర్ 04: గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మరింత మంచి చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారా గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతాయన్నారు. గుడివాడ పట్టణం పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గల ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గుడివాడ డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు అధికారులు గౌరవ స్వాగతం పలికారు. డి.డి.ఓ కార్యాలయం ప్రారంభించిన అనంతరం, పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.డి.ఓ సునీత శర్మకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రాము... విధి విధానాలు అడిగి తెలుసుకొని, జీవో కాపీలను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా చిత్తూరులో జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభను ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎమ్మెల్యే రాము మరియు అధికారులు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. నేడు పంచాయతీరాజ్ వ్యవస్థకు సుదీనమన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా రాష్ట్ర వ్యాప్తంగా 77 డి.డి.ఓ. కార్యాలయాలు నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మంచి చేసేందుకు అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ప్రజలకు మంచి చేసేలా పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకొస్తూ, నూతన ఒరవడి సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ డి డి ఓ సునీత శర్మ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు సమాంతరంగా, పంచాయతీరాజ్ వ్యవస్థలను పర్యవేక్షించేలా డిడిఓ పోస్టులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. డి డి ఓ కార్యాలయంతో పాటు ఆర్డబ్ల్యూఎస్ భవనంలో ఏర్పాటు చేసిన,డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి కార్యాలయం,అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా కార్యాలయాలను గుడివాడ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు ప్రారంభించారు.





# తాడూరు అభివృద్ధికి మల్లన్నే ప్రత్యామ్నాయం

## - ఇదే ఇప్పుడు గ్రామ ప్రజల నమ్మకం

## - ప్రచారంలో దూసుకుపోతూ.. ప్రజల్లో హోరెత్తిస్తున్న మల్లన్న

నాగర్ కర్నూల్,డిసెంబర్04(ఆకాంక్ష) : తాడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలో దిగిన సంద మల్లయ్య (ప్రజల్లో మల్లన్నగా ప్రసిద్ధి) ప్రచారంలో గాలివానలా దూసుకుపోతున్నారు. రాజకీయాల్లో రెండు దశాబ్దాల అనుభవం, సౌమ్య స్వభావం, అందరితో ఓదార్పుగా మాట్లాడే తీరు మల్లయ్యను ప్రజలకు మరింత దగ్గర చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లయ్య ఇప్పటికే గ్రామంలోని ప్రతి ఇంటికి చేరి ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు. ఇటీవల ఎంపీటీసీగా పనిచేసిన అనుభవం ఆయనకు పెద్ద ఆయుధంగా మారింది. పాన(స్పానర్) గుర్తుపై పోటీ పడుతున్న మల్లయ్యకు గ్రామం నుడికట్టు తెలిసిన నాయకుడిగా మంచి ఆదరణ లభిస్తోంది. ఇతరవైపు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కోళ్ల రమేష్ పోటీ పట్ల ఆసక్తి పెరుగుతున్నప్పటికీ, వారికి ఎదురుదెబ్బలు తప్పకపోవచ్చని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థికి రాజకీయ అనుభవం లేకపోవడం మల్లయ్యకు అదనపు లాభంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మల్లయ్య ఎన్నికైతే తాడూరు మండల కేంద్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని ఓటర్ల ముందుకు స్పష్టమైన ప్రణాళికను ఉంచారు. గ్రామంలో తాగునీరు, కరెంటు, రహదారులు, మురుగునీటి పారుదల వంటి సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి పూర్తి సహకారంతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తానని ప్రజల్లో నమ్మకం కల్పిస్తున్నారు. ఇప్పటికే నాలుగు లక్షల యాభై వేల రూపాయలు గ్రామ పనుల కోసం మంజూరు చేయించగా, మరిన్ని అభివృద్ధి అంశాలపై పట్టుదలగా వత్తిడి చేస్తున్నారు. గ్రామం నుండి అయ్యప్ప దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.73 కోట్ల పత్రాలు తెప్పించడం ఆయన దూకుడుకు నిదర్శనం అని పేర్కొన్నారు. గ్రామ యువతకు క్రీడా స్థలం, విద్యార్థుల కోసం అవసరమైన సదుపాయాల్ని ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తానని ప్రజల్లో చెప్తున్నారు. గ్రామ నడిబొడ్డున డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని కూడా హామీ ఇస్తున్నారు. వ్యవసాయదారుల కోసం ఇరుకైన చెరువు బండ్లు, నక్ష బాటలను ఫార్మేషన్ రోడ్లుగా మారుస్తానని చెబుతూ రైతుల హృదయాలను ఆకర్షిస్తున్నారు. ప్రజల సమస్యలను వింటూ, పరిష్కారాలకు ప్రయత్నిస్తూ "మల్లన్న వస్తే మార్పు ఖాయం" అనే భావాన్ని ఓటర్లలో బలంగా నాటుతున్నారు. 12 వార్డులకు బలమైన అభ్యర్థుల ఎంపికలో మల్లయ్య విజయం సాధించడం ఆయన బలాన్ని మరింత పెంచింది. వార్డ్ వార్డ్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసి, ఓటర్లను నమ్మబలుకుతున్నారు. అభివృద్ధిని కోరుకుంటే మల్లన్నే సరైన నాయకుడని గ్రామస్తులు విశ్వాసంతో చెప్తున్నారు. అధికార పార్టీ ఆదరణ, స్థానిక నేతల సమన్వయం, ప్రజల్లో పెరుగుతున్న మద్దతుతో ఈసారి మల్లయ్య గెలుపు ఖాయమంటూ తాడూరు గ్రామం దిశగా రాజకీయ హవా వీచుతోంది.

# చరిత్రలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి విప్లవం

## –జగ్గయ్యపేట చరిత్రను తిరగరాసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట: డిసెంబర్ 4 : మున్సిపాలిటీకి వంద కోట్ల నిధులు వచ్చే నెల నుంచే పనుల పర్వం ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అని తెలిపారు ఈ రోజు జగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా ఏకకాలంలో రూ. 100 కోట్ల 67 లక్షల 41 వేల 317 రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి సంబంధించి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి ఈరోజు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అభివృద్ధి పనులకు నిధుల మూలం: ఒకేసారి అనేక పథకాల నుండి సమీకరణ జగ్గయ్యపేట మున్సిపాలిటీకి ఈ భారీ నిధులు వివిధ ప్రత్యేక అభివృద్ధి పథకాల ద్వారా సమకూరాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ నిధులను జిల్లా మైనింగ్ ఫండ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన అమృత్ 2.0 స్వచ్ఛ ఆంధ్ర సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, అలాగే 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నుండి కేటాయించడం జరిగింది. వివిధ ప్రభుత్వ వనరుల నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులను సాధించడం జగ్గయ్యపేట చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం. మండలి చరిత్రలో ఇదే అత్యధిక నిధుల కేటాయింపు. ఈ నిధులతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ రూపురేఖలను శాశ్వతంగా మార్చేస్తాం. వచ్చే నెల నుంచే యుద్ధప్రాతిపదికన ఈ పనులను ప్రారంభిస్తాం" అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ప్రధానంగా చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు (విప్లవాత్మక మార్పులు) ఈ రూ. 100 కోట్ల నిధులతో కేవలం కొన్ని పనులు మాత్రమే కాకుండా, మున్సిపాలిటీలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసే సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పనుల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:

1. సమగ్ర మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జిలు)

రోడ్ల అభివృద్ధి: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లను అత్యున్నత ప్రమాణాలతో నవీకరించడం.

డ్రైనేజీ వ్యవస్థ: వర్షాకాలంలో నీటి సమస్య లేకుండా అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడం. మురికి నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం.

బ్రిడ్జి నిర్మాణాలు: రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చోట్ల చిన్న బ్రిడ్జిలు మరియు కల్వర్టుల నిర్మాణం.

2. తాగునీటి సరఫరాలో విప్లవం (మిషన్ భగీరథ తరహాలో)

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: జగ్గయ్యపేట ప్రజలకు శుద్ధి చేసిన సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం.

ప్రతి దగ్గర పైప్‌లైన్ మరియు ప్రతి ఇంటికి కుళాయి: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధికి పైప్‌లైన్ వేసి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వబడుతుంది, తద్వారా నీటి కోసం కష్టాలు తీరతాయి.

హెడ్ వాటర్ వర్క్స్ డెవలప్‌మెంట్: నీటి శుద్ధి మరియు సరఫరా కేంద్రాన్ని మరింత సామర్థ్యంతో ఆధునీకరించడం.

3. పట్టణ సౌందర్యం, చెరువు అభివృద్ధి మరియు గ్రీనరీ

ఊర చెరువు డెవలప్‌మెంట్: జగ్గయ్యపేట ఊర చెరువును అత్యద్భుతంగా అభివృద్ధి చేయడం.

చెరువు చుట్టూ గ్రీనరీ: చెరువు చుట్టుపక్కల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పచ్చదనాన్ని పెంచడం, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడం. దీని ద్వారా పట్టణ ప్రజలకు ఒక పర్యాటక మరియు విశ్రాంతి కేంద్రం లభిస్తుంది.

4. స్వచ్ఛ జగ్గయ్యపేట – సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్

ఆధునిక వ్యర్థాల నిర్వహణ: స్వచ్ఛ ఆంధ్ర, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిధులు ఉపయోగించి ప్రజల నుండి ప్రతిరోజూ వచ్చే దాదాపు 20 టన్నుల చెత్తను సమర్థవంతంగా నిర్వహించడం.

చెత్త విభజన మరియు ట్రీట్‌మెంట్: సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో సెపరేట్ చేసి అత్యాధునిక పద్ధతిలో ట్రీట్‌మెంట్ చేసి, దాని ట్రాన్స్‌పోర్ట్‌ను పటిష్టం చేయడం. దీని ద్వారా మున్సిపాలిటీ పరిధి పరిశుభ్రంగా మారుతుంది.

5. మెరుగైన వీధి దీపాలు (రాత్రిపూట కూడా పగలు లాగా)

స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ అభివృద్ధి: మున్సిపాలిటీలోని ప్రతి వీధిలోనూ, ప్రతి మూలలోనూ సమర్థవంతమైన ఎల్ఈడీ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. రాత్రి వేళల్లో కూడా పట్టణం పగలు అయ్యేలా ప్రకాశవంతంగా ఉండేందుకు చర్యలు. దీనివల్ల నేరాలను అరికట్టడం మరియు ప్రజలకు భద్రత పెంచడం లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, "మా ప్రభుత్వ లక్ష్యం పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడం. ఈ 100 కోట్లతో కేవలం భవనాలు, రోడ్లు మాత్రమే కాకుండా, ప్రజల కష్టాలను తీర్చేందుకు, జగ్గయ్యపేటను ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఈ పనులు ఉపయోగపడతాయి. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడబోము. పనులన్నీ త్వరితగతిన, పారదర్శకంగా పూర్తయ్యేలా నేను మరియు మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షిస్తాం" అని ప్రజలకు భరోసా ఇచ్చారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, "మున్సిపల్ కౌన్సిల్ మరియు పాలకవర్గం తరపున, గౌరవనీయులైన ఎంఎల్ఏ సహకారంతో ఇంత భారీ నిధులు సాధించినందుకు ప్రజలకు ధన్యవాదాలు. ప్రతి ఇంటికి నల్లా, పరిశుభ్రమైన పరిసరాలు, మెరుగైన రోడ్లు – ఇవన్నీ త్వరలో ప్రజలు కళ్ళారా చూస్తారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరుతున్నాము" అని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యం

## ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?



### ఇంతటి ప్రమాదకర సమస్యలు వస్తాయని తెలుసా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు**

**శరీరానికి చల్లదనం**

ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు.

**డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది**

కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది. చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర: కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలు: కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## వెల్లుల్లి పులుసు



ఇప్పుడైతే అన్నంలో కూడా టమాటో సాస్ వేసుకొని తినేస్తున్నారు. దీంతోపాటు రకరకాల ఫ్యాన్సీ, ఫ్యాన్సీ వంటలు చేసుకొని తింటున్నారు. దీని కారణంగా అనారోగ్యం పాలవడంతో పాటు శరీరానికి ఎలాంటి పోషకాలు అందడం లేదు. కానీ మన పూర్వీకులు చాలా ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వారు. అందులో ఒకటే వెల్లుల్లి పులుసు. దీనిని చింతపండు పులుసు మాదిరిగానే చేసుకుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వెల్లుల్లి పులుసును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము. పూర్తిగా చదివి మీరు కూడా ట్రై చేయండి.

వెల్లుల్లి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు: చింతపండు - 50 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు - 10-15 ఉల్లిపాయ - 1 (చిన్నది) పచ్చిమిర్చి - 2-3 (మీ రుచికి తగినట్లు) కరివేపాకు - 2 రెబ్బలు ఆవాలు - 1/2 టీస్పూన్ మెంతులు - 1/4 టీస్పూన్ ఇంగువ - చిటికెడు పసుపు - 1/2 టీస్పూన్ కారం పొడి - 1 టీస్పూన్ (మీ రుచికి తగినట్లు) ధనియాల పొడి - 1 టీస్పూన్ ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

వెల్లుల్లి పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును వేడి నీటిలో నానబెట్టి, గుజ్జు తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి, ఆవాలు, మెంతులు మరియు ఇంగువ వేయాలి వేసుకొని వేయించుకోవాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి మరియు ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో వెల్లుల్లి రెబ్బలను కూడా వేసి కొద్దిసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు, పసుపు, కారం పొడి, ధనియాల పొడి మరియు ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం పులుసును కాసేపు ఉడకనివ్వాలి, అది చిక్కబడే వరకు అలానే ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసి దించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే, మన పూర్వీకుల స్టైల్‌లో వెల్లుల్లి పులుసు సిద్ధమైనట్లే.

## మన పూర్వికులు చేసుకునే ఎండు రొయ్యల కారంపొడి



చాలా మందికి రొయ్యలు అంటే ఇష్టం ఉంటుంది. రొయ్యలతో చేసుకునే వంటలు ఏవైనా చాలా అద్భుతంగా ఉంటుంది. రొయ్య వేపుడు, రొయ్యల పులుసు, రొయ్యల కూర తినడానికి చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి రొయ్య తింటే ఆ రుచి మళ్ళీ జన్మలో మర్చిపోరు. అంతటి రుచి ఉన్న ఆ రొయ్యలతో కారం పొడి చేసుకుంటారు. దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి జన్మలో మర్చిపోలేరు. అయితే ఈ ఎండు రొయ్యలతో కారంపొడి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎండు రొయ్యల కారంపొడి తయారీకి పదార్థాలు: ఎండు రొయ్యలు - 1 కప్పు ఎండు మిరపకాయలు - 10-15 (మీ రుచికి తగినట్లు) ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు - 5-6 చింతపండు - చిన్న ముక్క ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించడానికి సరిపడా

తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రంగా కడిగి, నీరు లేకుండా ఆరబెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి, ఎండు రొయ్యలను దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలను కూడా వేయించుకోవాలి. వేయించుకున్న పదార్థాలన్నిటిని చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత, మిక్సీ జార్‌లో వేయించుకున్న పదార్థాలు, చింతపండు, ఉప్పు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవచ్చు. ఈ కారంపొడిని వేడి వేడి అన్నంతో నెయ్యి వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది.

## పేదవాడి అమృతం..





ఎండాకాలం దాదాపుగా వచ్చేస్తుంది. సమ్మర్ లో వేడి తాపాన్ని తట్టుకునేందుకు చాలామంది కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. అయితే దీని వల్ల అనారోగ్యాలకు గురయ్యే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. కాబట్టి మన పూర్వీకుల మాదిరిగా పున్నీళ్లను హాయిగా సమ్మర్ లో ఆస్వాదిస్తే ఆ టేస్ట్ కి స్వర్గంకనబడతది.పున్నీళ్లను అన్నంలో కలిపి తిన్నా, కూల్ డ్రింక్ లా ఎలా తీసుకున్నా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పున్నీళ్ల అన్నం తినడం వల్ల బాడీలో ఎండ తాపాన్ని తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా చూస్తుంది. శరీరంలోని వేడిని తర్వగా తగ్గించే పాతకాలం నాటిపున్నీళ్లని ఎలా చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పున్నీళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు -గంజినీళ్లు -వాటర్ -ఉప్పు -మిగిలిన చద్దన్నం -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -ఊరగాయ. పున్నీళ్ల తయారీ విధానం -ముందుగా అన్నాన్ని గంజి వార్చుకునేలాగా వండుకోవాలి. -గంజినీళ్లను ఓ గిన్నెలోకి వంపుకొని పక్కనపెట్టుకొని పూర్తిగా చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత గంజికి పట్టే మీగడను తీసివేయాలి. -ఇప్పుడు ఆ గంజిలో 1 గ్లాస్ వాటర్ పోసి మూత పెట్టి కదిలించకుండా 3 రోజులు పక్కన పెట్టేయాలి. -3 రోజుల తర్వాత మూత తీసి చూస్తే గంజి అడుగకు వెళ్లి పైకి తేరుకున్న వాటర్ నే పున్నీళ్లు అంటారు. అడుగున ఉన్న వాన్ని మడ్డి అంటారు దాన్ని వాడుకోకూడదు. పున్నీళ్లను మరో గిన్నెలోకి మెల్లిగా వంపుకోవాలి. -పున్నీళ్లలో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని దాన్ని ఆస్వాదించడమే. -అలాగే ఇంట్లో మిగిలిపోయిన అన్నాన్ని కూడా పున్నీళ్లలో వేసి రాత్రంతా ఉంచితే తెల్లవారిన తర్వాత దాన్ని మజ్జిగన్నం తిన్నట్లు తినేయడమే. ఉల్లిపాయ పచ్చిమిర్చి లేదా ఊరగాయతో నంజుకుంటూ తినవచ్చు.

## పాత కాలం నాటి పుల్లట్టు



పుల్లట్టు పేరు ఎప్పుడైనా విన్నారా? పూర్వం పల్లెటూర్లలో షాపులలో రూపాయికి నాలుగు పుల్లట్లు ఇస్తుండేవాళ్లు. చాలా చాలా టేస్టీగా ఈ పుల్లట్లు తింటూ ఉంటే ఎన్నైనా అలా పోతూ ఉంటాయి. ప్రస్తుతం సిటీల్లో రోడ్డు పక్కన బండ్లమీద కూడా పుల్లట్లు అమ్ముతున్నారు. ఈ పాతకాలం నాటి పుల్లట్టుని మీరు కూడా మీ ఇంట్లో చేయాలనుకుంటే చాలా సింపుల్ గా చేసుకోవచ్చు. పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.


పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు -రేషన్ బియ్యం -పెరుగు -మజ్జిగ -ఉప్పు -జీలకర్ర

పుల్లట్టు తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో 1 కప్పు పెరుగు,అరకప్పు నీళ్లు పోసి బాగా కలిపి కనీసం 3 గంటలు నానబెట్టాలి. -తర్వాత ఈ మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి పిండిని ఓ గిన్నెలో వేసుకోవాలి. పిండి దోశ పిండి కన్నా ఇంకా కొంచెం పలుచగానే ఉండాలి.

-ఇప్పుడు పిండిలో కొంచెం నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర వేసి కలిపి మూతపెట్టి 1 గంటసేపు పక్కనపెట్టుకోండి.

-తర్వాత పిండి పులుస్తుంది. అప్పుడు పెనం మీద దోశలుగా వేసుకోవడమే. అంతే పుల్లట్టు రెడీ. ఒక్క చుక్క ఆయిల్ కూడా వేయకుండానే మందంగా దోశెలు పోసుకోవచ్చు.

# సినిమా న్యూస్




## దీపికకు దిమ్మ తిరిగేలా పీసీని దించుతున్నారా?





'కల్కి 2' నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నిష్క్రమించిన వైనం తెలిసిందే. అందుకు గల కారణాలు ఏంటి అంటే? 25 శాతం అధిక పారితోషికం డిమాండ్ చేయడం, పని గంటల విషయంలో మేకర్స్ తో ఒప్పందం కుదరకపోవడం...రోజుకు కేవలం ఏడు గంటలు మాత్రమే పని చేస్తాను వంటి కారణాలు ప్రచారంలోకి వచ్చాయి. ప్రతిగా నిర్మాతల నుంచి అంతే ధీటుగా సమాధానం వచ్చింది. ఇలాంటి సినిమాలో నటించాలంటే ఎంతో కమిట్ మెంట్ ఉండాలని నిర్మాణ సంస్థ నుంచి ఓ పోస్ట్ కూడా నెట్టింట వైరల్ అయింది. మొత్తంగా దీపిక- కల్కి నిర్మాతల మధ్య సీరియస్ డిస్కషన్ అయితే జరిగిందన్నది కొంత వరకూ వాస్తవంగా భావించొచ్చు. దీపిక ఎగ్జిట్ అనంతరం ఆ స్థానంలోకి స్వీటీ అనుష్కను తెస్తున్నట్లు అంతే బలంగా ప్రచారం జరిగింది. మేకర్స్ ఎంత మంది బాలీవుడ్ భామల్ని పరిశీలించినా? ఎవరూ సరితూగకపోవడంతో అనుష్క మాత్రమే పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట ప్రచారం జోరందుకుంది. మేకర్స్ కూడా ఆప్షన్ లేనట్లుగా భావిస్తున్నట్లు మీడియా కథనాలు అంతకంతకు వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో దీపిక పదుకొణె, అనుష్క కంటే ఉత్తమ నటి వైపు చూస్తున్నట్లు తాజాగా మరో కొత్త ప్రచారం మొదలైంది.

వారణాసిలోకి ఎంటర్ అవ్వడంతోనే: 'వారణాసి' చిత్రంతో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా టాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'కల్కి' దర్శకుడి దృష్టి పీసీ వైపు పడినట్లు వార్తలొస్తున్నాయి. అంతే కాదు పీసీ ఎంపికతో? దీపికకు సరైన కౌంటర్ కూడా ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రియాంక చోప్రాను తీసుకుంటే? సినిమాకు అంతర్జాతీయ మార్కెట్ పరంగా కలిసొస్తుంది. అందులో ఎలాంటి డౌట్ లేదు. హాలీవుడ్ సినిమాలతో పీసీ ఇంటర్నేషనల్ మార్కెట్ కి ఇప్పటికే రీచ్ అయింది. ఈ నేపథ్యంలోనే రాజమౌళి - వారణాసి-కి ఎంపిక చేసాడు. ప్రియాంక చోప్రా వైపే చూస్తున్నారా: ప్రస్తుతం పీసీతో జక్కన్న ఎలాంటి ఇబ్బంది లేకుండా పని చేసుకుంటున్నాడు. జక్కన్న మాటకు కట్టుబడి పీసీ పని చేస్తుంది. చెప్పిన టైమ్ కి షూటింగ్ కి వస్తుంది. షూటింగ్ కాస్త ఆలస్యమైనా అడ్జస్ట్ అవుతుంది. అలాగే పీసీ కూడా ఎక్కడా పనిగంటల గురించి మాట్లాడలేదు. అగ్రిమెంట్ ప్రకారం పారితోషికం తీసుకుంటుంది. ఎప్పటికప్పుడు టీమ్ తో మింగిల్ అవుతుంది. ఇవన్నీ గమనించిన -కల్కి- మేకర్స్ లో ప్రియాంకను మించిన ఉత్తమ నటి ఎవరుంటారు? అన్న ఆలోచన మొదలైనట్లు విశ్వసనీయ వర్గాల నుంచి తెలుస్తోంది.



## కండలు లేవు, సిక్స్ ప్యాక్ లేదు.. ఆ లుక్ ఏంటి బాస్?

ఏడు పదుల వయసు అంటే సాధారణంగా రిటైర్ అయ్యే దశ. కానీ ఇక్కడ మాత్రం సీన్ వేరు. ఒక హీరో తన వయసును కేవలం ఒక నంబర్ గా మార్చేసి, కుర్రాళ్లకు పోటీ ఇచ్చేలా తయారవ్వడం మామూలు విషయం కాదు. ఇండస్ట్రీలో ఎంతటి స్టార్ అయినా సరే, ఏజ్ బార్ అవుతున్నప్పుడు కొన్ని పరిమితులు ఉంటాయి. ఏమాత్రం తేడా వచ్చినా, గెటప్ సెట్ కాకపోయినా జనం ఇట్టే కనిపెట్టేస్తారు. దొరికిపోతారు. కానీ మెగాస్టార్ విషయంలో ఆ ఛాన్స్ ఎవరికీ దొరకడం లేదు. మన శంకర వరప్రసాద్ గారు 'శశిరేఖ' పాట కోసం చిరంజీవి వేసిన కాస్ట్యూమ్స్ చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఎరుపు రంగు షర్ట్, వైట్ ప్యాంట్ కాంబినేషన్ పర్ఫెక్ట్ గా సెట్టయ్యింది. ఈ తరహా బట్టలు వేసినప్పుడు బాడీ లాంగ్వేజ్ లో కాస్త లోపం ఉన్నా, మొహంలో ఓల్డేజ్ కనిపించినా ఆ మొత్తం లుక్ ఎబ్బెట్టుగా మారుతుంది. కానీ బాస్ ఆ డ్రెస్ లో ఎంతో హుందాగా, అంతకుమించి స్టైలిష్ గా కనిపించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, చిరు సిక్స్ ప్యాక్ చేయలేదు, భారీగా కండలు పెంచలేదు. కేవలం తన శరీర ఆకృతిని పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేశారు. అనవసరపు ఆర్భాటాలు లేకుండా, సింపుల్ గా నిల్చున్నా ఆ స్టిల్ లో ఒక రాయల్టీ కనిపిస్తోంది. ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటేనే సగం వయసు తగ్గిపోయినట్లు అనిపిస్తోంది. ఫిట్నెస్ అంటే కండలు తిప్పుకోవడం కాదని, స్మార్ట్ గా ఉండటమని ఈ లుక్ నిరూపిస్తోంది. గత కొన్నేళ్లుగా చిరంజీవి లుక్స్ పై రకరకాల చర్చలు జరిగాయి. 'గాడ్ ఫాదర్' సినిమాలో సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో మెప్పించినా, అది వయసుకి తగ్గ పాత్ర. కానీ ఇప్పుడు చేస్తున్నది రొమాంటిక్ సాంగ్. ఇలాంటి సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా విమర్శలు తప్పవు. కానీ చిరు తీసుకున్న కేర్ వల్ల, ఇప్పుడు ఆ లుక్ వింటేజ్ రోజులను గుర్తుచేస్తోంది. ఈ మధ్య కాలంలో చిరంజీవి బెస్ట్ లుక్ ఇదేనని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ముఖంలో ఆ గ్లో, కళ్ళజోడు పెట్టుకున్న తీరు, నిల్చున్న స్టిల్.. ఇవన్నీ ఒక లెక్క ప్రకారం డిజైన్ చేసుకున్నట్లు ఉన్నాయి. తన వయసును కవర్ చేయడానికి గ్రాఫిక్స్ అవసరం లేకుండా, కేవలం తన ప్రజెంటేషన్ తోనే మ్యాజిక్ చేశారు. పక్కన నయనతార ఉన్నా, అందరి చూపు చిరు వైపే వెళ్లేలా ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదు. సినిమా జయాపజయాలు పక్కన పెడితే, 70 ఏళ్ల వయసులోనూ తనను తాను ఇలా మలుచుకోవడం వెనుక ఉన్న కృషిని మెచ్చుకోవాల్సిందే. కుర్ర హీరోలు కూడా మెయింటైన్ చేయడానికి కష్టపడే గ్లామర్ ని, చిరు ఇంత ఈజీగా ఎలా హ్యాండిల్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. మొత్తానికి ఈ ఒక్క ఫోటోతో 'బాస్ ఈజ్ ఆల్వేస్ బాస్' అని మరోసారి రుజువైంది.

## సామ్, రాజ్ గోవా వెళ్లారా? అక్కడ మరో సర్ప్రైజ్ ప్లాన్ చేశారా?

స్టార్ హీరోయిన్ సమంత, డైరెక్టర్ రాజ్ నిడిమోరు.. రీసెంట్ గా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో వస్తున్న రూమర్స్ ను నిజం చేస్తూ.. వివాహ బంధంతో ఒకటయ్యారు. తమిళనాడు ప్రముఖ ఈషా యోగా సెంటర్ లోని లింగ భైరవి ఆలయంలో భూత శుద్ధ పద్ధతిలో సామ్- రాజ్ పెళ్లి జరిగింది. అయితే డిసెంబర్ 1వ తేదీ ఉదయం సమంత, రాజ్ వివాహం జరగ్గా.. అక్కడికి కాసేపటికే ఇద్దరూ సోషల్ మీడియాలో అనౌన్స్ చేస్తూ పిక్స్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత రోజు.. సామ్ తన అత్తవారింటికి వెళ్లినట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన చిత్రాలను రాజ్ నిడిమోరు సోదరి శీతల్.. నెట్టింట్ ఎమోషనల్ నోట్ తో షేర్ చేశారు. ఇప్పుడు సామ్, రాజ్ గోవా వెళ్లినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. హనీమూన్ కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నారని వార్తలు వస్తున్నాయి. రీసెంట్ గా ఎయిర్ పోర్ట్ లో రాజ్, సామ్ కనిపించిన విజువల్స్ కూడా నెట్టింట వైరల్ గా మారాయి. గోవా నుంచి తిరిగి వచ్చాక.. ఇద్దరూ ఎవరి ప్రాజెక్టుల్లో బిజీ కానున్నారని సమాచారం. అదే సమయంలో సమంత కోసం గోవాలో స్పెషల్ సర్ప్రైజ్ సిద్ధం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ రిసార్ట్ లో సన్ రైజ్ ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. నేచర్ అంటే ఎంతో ఇష్టపడే తన భార్యకు తెలియకుండానే సన్ రైజ్ కోసం పెళ్లి కు ముందే రాజ్ నిడిమోరు ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. రాజ్ ప్లాన్ చేసిన సర్ప్రైజ్ పిక్స్ కోసం ఎంతగానో వెయిట్ చేస్తున్నట్లు సినీ ప్రియులు, అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అయితే సామ్, రాజ్ పెళ్లి పిక్స్ కూడా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వివాహానికి వచ్చిన వారంతా ఇప్పుడు పోస్టులు పెడుతున్నారు. కాగా.. ఇప్పటికే మ్యారేజ్ గిఫ్ట్ గా సమంతకు రాజ్ బ్యూటిఫుల్ హౌస్ ను రాజ్ ఇచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి విదితమే. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని ఓ ఇంటిని రాజ్.. సామ్ తో పెళ్లికి ముందే కొనుగోలు చేశారట. కానీ ఆ విషయాన్ని పెళ్లిలో సమంతకు చెప్పిన తాళాలను గిఫ్ట్ గా ఇచ్చినట్లు వినికిడి. ఇకపై ఎప్పుడు హైదరాబాద్ వచ్చినా అక్కడే ఉంటారేమో మరి. ఏదేమైనా సామ్ కు రాజ్ వరుసగా సర్ప్రైజ్ లు ఇస్తున్నట్లు ఉన్నారు.



## వాటికే మొదటి ప్రాధాన్యత.. భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదా?



ఎవరికైనా సరే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొత్తలో ఏ పాత్రలో అయితే అవకాశం లభిస్తుందో.. ఆ తర్వాత చిత్రాలలో కూడా దాదాపు అవే పాత్రలు తలుపు తడతాయి. అందుకే ఎవరైనా సరే ఒక విభాగంలో సెటిల్ కావాలి అంటే భవిష్యత్తు ప్రణాళికలు వేసుకొని మరీ ఆయా పాత్రలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే కాదు ఆ తర్వాత కాలంలో కూడా సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలనే చూస్తారు. కానీ కొంతమంది మాత్రం తప్పని పరిస్థితుల్లో అవకాశాలు లేక చేసే పనులు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తాయి అన్న విషయాన్ని మర్చిపోతున్నారు అని అభిమానులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఒకప్పుడు స్టార్ హీరోల సరసన నటించి భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. తన అందంతో, నటనతో బుట్టబొమ్మగా పేరు కూడా దక్కించుకుంది. రామ్ చరణ్, అల్లు అర్జున్, మహేష్ బాబు లాంటి అగ్ర హీరోల సరసన నటించి క్రేజ్ సొంతం చేసుకున్న పూజా హెగ్డే.. ఆ తర్వాత కాలంలో అవకాశాలు తగ్గడంతో కొంతకాలం ఇండస్ట్రీకి దూరమయింది. ఇప్పుడిప్పుడే మళ్ళీ అవకాశాలు అందుకుంటున్న ఈమె.. భవిష్యత్తు గురించి ఆలోచించకుండా ఎక్కువగా స్పెషల్ సాంగ్ లకు మొదటి ప్రాధాన్యత ఇస్తుండడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. తెలుగులో అవకాశాలు పెద్దగా అందుకోలేకపోతున్న పూజా హెగ్డే.. తమిళంలో సూర్య సరసన రెట్రో అనే సినిమా చేసి డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఇప్పుడు విజయ్ దళపతి హీరోగా వస్తున్న జన నాయగన్ సినిమాలో హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే. అంతేకాదు హిందీలో దేవా అనే సినిమాలో కూడా హీరోయిన్గా నటిస్తోంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com